విగ్రహం అందించి.. అభిమానం చాటుకొని..

రేవంత్‌కు యూత్ కాంగ్రెస్ నేతలు వినూత్న కానుక



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్టాచ్యూ బహుకరిస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలు

ముషీరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలు, అందిస్తున్న ప్రజారంజక పాలనపట్ల ఆకర్షితులైన యువజన కాంగ్రెస్ నేతలు ఆయనకు ఆయన విగ్రహాన్ని బహుమతిగా అందజేసి అభిమానాన్ని చాటుకున్నారు. ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు విశాల్‌రెడ్డి, ప్రవీణ్, రమేష్‌కుమార్, అడిక్‌మెట్ డివిజన్ మాజీ అధ్యక్షులు నాగేంద్రప్రసాద్ తదితరులు కాపర్‌తో తయారు చేసిన త్రీడీ ప్రింటెడ్ స్టాచ్యూను పూణెలో తయారు చేయించారు. ఆ స్టాచ్యూను గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే దానం నాగేందర్, సి.రోహిణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పైలా జీవితం స్ఫూర్తిదాయకం



ముషీరాబాద్: శ్రీకాకుళ గిరిజన రైతాంగ విప్లవ పోరాట యోధుడు పైలా వాసుదేవరావు జీవితం విప్లవ శ్రేణులందరికీ స్ఫూర్తిదాయకమని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య కొనియాడారు. గురువారం విద్యానగర్‌లోని చంద్ర పుల్లారెడ్డి భవన్‌లో సీపీఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పైలా వాసుదేవరావు 14వ వర్ధంతి జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వి.సంధ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.అనురాధ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైలా వాసుదేవరావు తన జీవితాన్ని మొత్తం విప్లవం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం అంకితం చేశారని కొనియాడారు. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం పోరాడాలన్నారు. టీచర్‌గా ఉద్యోగాన్ని వదిలి చివరి శ్వాస వరకు పూర్తిస్థాయిలో అజ్ఞాత జీవితాన్ని గడిపిన గొప్ప విప్లవయోధుడు పైలా అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగుతున్న విప్లవ పోరాటాల్లో ఆయన చూపిన సాహసం, త్యాగం, పట్టుదల మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ నాయకులు నాగరాజు, తీగల శ్యామ్, భారతి, మల్లిక్, కొండల్, ఉమా, రేణుక తదితరులు పాల్గొన్నారు.


నేడు కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

అంబర్‌పేట్: కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం స్థాయి సమావేశాన్ని శుక్రవారం(నేడు) నిర్వహించనున్నట్లు మాజీ కార్పొరేటర్ పులి జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. అంబర్‌పేట చే నంబర్ చౌరస్తాలోని మహారాణ ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు కార్యకర్తలు, నాయకుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు సి.రోహిన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

23న హనుమాన్ జయంతి వేడుకలు

కాచిగూడ: కాచిగూడలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 23వ తేదీన హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎస్.గోపాల్‌రావు తెలిపారు. గురువారం కాచిగూడలోని ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేయించదలుచుకున్న భక్తులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్ విగ్, రాజేందర్ పటేల్, సాయి గిరిధర్, పి.వీరస్వామి, పి.విజయ్ కుమార్, సి. నందకిషోర్ యాదవ్, రతన్ విద్యాసాగర్, జి.సత్యనారాయణ, గోవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ, చలివేంద్రం ప్రారంభం



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మాతావాకర్స్ క్లబ్ నల్లకుంట ఆధ్వర్యంలో మజ్జిగ, చలివేంద్రాలను గురువారం వీఎస్‌టీ రోడ్డులో వాకర్స్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ 301 గవర్నర్ వై.శ్రీనివాసాచారి ప్రారంభించారు. మజ్జిగ సరఫరాకు మాతా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు వై.మురళీధరుడు, వి.కృష్ణమోహన్ ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మజ్జిగతో పాటు మిల్లెట్ ఉప్మాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షులు వి.నాగభూషణం, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ మాజీ రీజినల్ కౌన్సిలర్ ఎస్.మురళీకృష్ణ, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలక్ట్ లింగప్రకాష్, మాతావాకర్స్ క్లబ్ అధ్యక్షులు మురళీధరుడు, ఉపాధ్యక్షులు విశ్వనాథశాస్త్రి, మారం సురేష్‌బాబు, వెంకట్, డాక్టర్ నీల శ్రీధర్, కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, కోశాధికారి కోనేరు జైహింద్, ముఖ్య సలహాదారులు శరత్‌కుమార్, రామలింగేశ్వర్‌రావు, కేశవరావు దేశ్‌పాండే, నీలా ఉదయ్‌చంద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీనివాసాచారి, నాగభూషణం, మురళీకృష్ణలను సన్మానించారు.

14న ఉగాది కవిసమ్మేళనం

చిక్కడపల్లి: ప్రముఖ సాహిత్య, సాంస్కృతిక సంస్థలు సమితి, నవ్యనాటక సమితి సంయుక్తాధ్వర్యంలో శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఈ నెల 14న 'వసంతోత్సవం' శీర్షికతో సాహిత్య కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, సమన్వయకర్త నిష్టల సుధామాలలు తెలిపారు. ఈ మేరకు గురువారం చిక్కడపల్లిలో సంబంధిత కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధరతో కలసి ఆవిష్కరించి మాట్లాడారు. సుల్తాన్‌బజార్‌లోని శ్రీ కృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో ఉగాది కవిసమ్మేళనం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు గోదాలక్ష్మి, కావ్యచంద్రిక తదితరులు పాల్గొన్నారు.



అడిక్‌మెట్‌లో రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నగేష్‌ముదిరాజ్.



రాంనగర్‌లో మైనార్టీ నేత మహ్మద్ జహంగీర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, జైసింహ



భోలక్‌పూర్ బడీ మసీదులో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మైనార్టీ మోర్చా నేత ఎండీ మహమూద్‌ను సన్మానిస్తున్న పావనివినయ్‌కుమార్ దంపతులు

భాయిభాయీ.. అలయ్ బలయ్

ఘనంగా రంజాన్ వేడుకలు.. కిక్కిరిసిన మసీదులు



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గంలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నియోజకవర్గంలో ఉన్న 48 మసీదులలో ఘనంగా ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 400 ఏళ్ల ప్రతిష్టాత్మకమైన భోలక్‌పూర్‌లోని బడీ మసీదు వద్ద వేలాది మంది ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్లు ఈ సందర్భంగా మసీదుల వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అంబర్‌పేట్‌లో...

అంబర్‌పేట్: రంజాన్ పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. గురువారం అంబర్‌పేట నియోజకవర్గవ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మసీదులు, అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో సామూహిక ప్రార్థనలు నిర్వహించుకున్నారు. ఒకరికి ఒకరు ఆత్మీయతను పంచుకుంటూ రంజాన్ శుభకాంక్షలు తెలుపుకున్నారు. అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన సామూహిక ప్రార్థనలకు ఎమ్మెల్యేతోపాటు కార్పొరేటర్‌లు విజయకుమార్‌గౌడ్, బి.పద్మావెంకట్‌రెడ్డి, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌లు, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి రెడ్డిలు పలువురు నాయకులు హాజరై రంజాన్ శుభకాంక్షలు తెలిపారు.



అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్ రంజాన్ సామూహిక ప్రార్థనల్లో మత పెద్దలు, ముస్లిం సోదరులు



ముస్లిం మైనార్టీ నాయకుడు ముక్తార్ హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ ఎస్పీలు లక్ష్మణ్‌నాయక్, రాజశేఖర్, ఆంజనేయులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు

బీసీ బిల్లు సాధనకు దేశవ్యాప్త ఉద్యమాలు

ఆర్.కృష్ణయ్య

కాచిగూడ: పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ నంద గోపాల్ అధ్యక్షతన గురువారం కాచిగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్య పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతిబా పూలే బడుగు, బలహీన వర్గాల్ని చైతన్యం చేయడానికి జీవితాంతం కృషి చేసిన గొప్పవ్యక్తి అని, ఆయన ఆశయసాధనకు బీసీలందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలను విద్యావంతుల్ని చేయడానికి పూలే మహోన్నతమైన కృషి చేశారని, విద్య మాత్రమే పేదల జీవితాల్ని మారుస్తుందని చాటి చెప్పారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నేతలు భరత్ కుమార్, వేముల రామకృష్ణ, టి.రాజ్‌కుమార్, రఘుపతి, ఉదయ్, భాస్కర్, శివ, నిఖిల్, కోట్ల శ్రీనివాస్, దాన కర్ణాచారి, రామమూర్తి, జయంతి, లడ్డు పటేల్ పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆర్.కృష్ణయ్య

బీసీ రాజ్యాధికార సాధనే పూలేకు నివాళి

ముషీరాబాద్: వేలాది సంవత్సరాలుగా అణచివేతకు, దోపిడీ, పీడన, వివక్షకు గురైన బీసీలకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే మహాత్మ జ్యోతిరావుపూలేకు నిజమైన నివాళి అని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో కుల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి ఆర్.కృష్ణయ్య నివాళులు అర్పించి అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రామకృష్ణా, గుజ్జ కృష్ణ, నందగోపాల్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ దోహదం



కాచిగూడ: ఆత్మరక్షణతోపాటు ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహదపడతాయని హెల్త్ లీగ్ ప్రధానకార్యదర్శి శాంతిస్వరూప్ అన్నారు. జపా కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడ్ ఎగ్జామ్ నిర్వహించారు. తల్లిదండ్రులు మార్షల్ ఆర్ట్స్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అసాంఘిక శక్తుల నుంచి ఆడపిల్లలు, మహిళలు రక్షణ పొందాలంటే కరాటేను నేర్చుకోవాలని సూచించారు. కరాటే ఎగ్జామ్‌లో సర్వేష్, వినాష్, విశాఖ, సాత్విక, రియా కోటేచ, వర్షిత, కనకదుర్గ, దేగల నక్షత్ర, భానుప్రకాష్, ఉగ్గి జశ్వంత్ కుమార్‌లు రెడ్ బెల్ట్ సాధించగా, వివేక్ ఎల్లో బెల్ట్ సాధించారు. కార్యక్రమంలో కరాటే ఇన్‌స్ట్రక్టర్ దామోదర్ నాయక్, కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల తర్వాత మత్స్యపరిశ్రమ అభివృద్ధికి చర్యలు

మెట్టు సాయికుమార్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తానని, పార్లమెంటు ఎన్నికల తర్వాత మత్స్యకారులకు తోడ్పాటు అందించేవిధంగా ప్రణాళిక సిద్ధం చేస్తామని రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయికుమార్ అభినందన సభ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. సాయికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులు, సహకార సంఘాలకు అండగా ఉంటుందన్నారు. గంగపుత్ర చైతన్య సమితి అధ్యక్షుడు మంగళపల్లి శంకర్ మాట్లాడుతూ బెస్త, గంగపుత్రులకు చేపల వేట, అమ్మకం కుల వృత్తిపై పూర్తి హక్కులు కల్పించి ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. గంగపుత్ర కార్పొరేషన్‌కు రెండు వేల కోట్లు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ ఫిషరీస్ కోఆపరేటివ్ ఫెడరేషన్ అధ్యక్షులు కొప్పు పద్మ, ఫిషరీస్ విభాగం వివిధ జిల్లాలకు చెందిన అధ్యక్షులు సత్యనారాయణ, నర్సయ్య, ప్రవీణ్, పరమేష్, సురేష్, సుమిత్ర, రచ్చ ఎల్లయ్య పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సాయికుమార్

మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మహనీయుల స్ఫూర్తితో దేశ రాజ్యాంగంతోపాటు దళిత బహుజన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ అంబేడ్కరిస్టు జేబీ రాజు అన్నారు. గురువారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అరుంధతీయ బంధు సేవా మండలి తెలంగాణ, బంధు సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్‌ల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జేబీ రాజు మాట్లాడుతూ దళిత బహుజనులకు రాజ్యాధికారం వచ్చినప్పుడే వారికి నిజమైన నివాళి అని అన్నారు. బంధు సొసైటీ హైదరాబాద్ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్‌టీఎస్ అధికారి అప్పికట్ల భరత్‌భూషణ్, పవన్‌కుమార్, డాక్టర్ చీమ శ్రీనివాస్, లక్ష్మిదేవదత్తు, గోగు శ్యామల, జూపాక సుభద్ర తదితరులు పాల్గొని ప్రసంగించారు.



మాట్లాడుతున్న ప్రముఖ అంబేద్కరిస్టు జేబీ రాజు

కిడ్స్ సమ్మర్ క్యాంపునకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లకుంట: ఓయూలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళాసభ(డీడీఎంఎస్) లిటరసీ హౌస్ అకాడమి క్యాంపస్‌లో నిర్వహించే 'కిడ్స్ సమ్మర్ క్యాంప్'కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ నెల 22 నుంచి మే 23వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ శిబిరం ఉంటుందని లిటరసీ హౌస్ కార్యదర్శి బి.నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న 7 నుంచి 12 ఏళ్ల వయసులోపు చిన్నారులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నెల రోజులపాటు కొనసాగే ఈ శిబిరంలో కాగితపు సంచులు- ఒరిగామి ఆర్ట్, పాట్ పెయింటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, ఫింగర్ పప్పెట్, ఇండీజినియస్(స్వదేశీ) గేమ్స్ తదితర కోర్సులలో శిక్షణ ఉంటుందని చెప్పారు. వివరాలకు 99512 10441, 70134 57432 నంబర్‌లలో సంప్రదించగలరు.

చలివేంద్రం ప్రారంభం



నల్లకుంట: వేసవి ఎండలు తీవ్రరూపం దాలుస్తున్నందున బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని బీజేపీ మైనార్టీ మోర్చా మీడియా కన్వీనర్ ఎం.ఐజాక్‌రాజ్ అన్నారు. గురువారం నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి చౌరస్తా సమీపంలో ఓ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఐజాక్ రాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

వందరోజులైనా రుణమాఫీ జాడేది: కిషన్‌రెడ్డి



చిక్కడపల్లి: ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసం పనిచేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్రమోదీ అని కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీనగర్‌లో ఆయన జీప్ యాత్ర నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి వందరోజులు గడిచినా రైతు రుణమాఫీ, నిరుద్యోగభృతి, మహిళలకు రూ.2,500 తదితర హామీలను నెరవేర్చలేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అవినీతి, కుంభకోణాలమయంగా మారుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్, నేతలు ఎ.వినయ్‌కుమార్, ఉమేష్‌రామ్, రత్నసాయిచంద్, గోపాల్, వీఎస్టీ రాజు, ఉమేష్, ప్రకాష్‌యాదవ్, సత్తిరెడ్డి, ఎండీ మహమూద్, అరుణ్‌కుమార్, శ్రీకాంత్, చిన్న, మహేందర్, చిన్ని, కృష్ణ, శ్రీనివాస్, నర్సింహ, సాయికుమార్, దామోదర్, డి.సత్యం, యాదగిరి, భారత్, అరుణ్‌కుమార్, సంతోష్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలను కొనసాగించాలి



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ హాస్‌ఫెడ్ డైరెక్టర్ అయిలినేని కిషన్‌రావు, వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు పి.రాజేంద్రప్రసాద్‌గౌడ్ అన్నారు. గురువారం సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సీనియర్ ఉపాధ్యక్షులు బబ్లూ, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైల్యాబ్‌బాబు, డీవైఎఫ్ఐ అధ్యక్షులు కోట రమేష్, క్లబ్ మాజీ అధ్యక్షులు ఎస్.రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.వి.నిరంజన్‌రెడ్డి, శంకర్, ఎం.దశరథ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు టి.స్కైలాబ్‌బాబు, ఎం.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

బడుగుల 'ఆశాజ్యోతి'రావు పూలే



జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దానం నాగేందర్, వి.హనుమంతరావు



జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే వెంకటేష్

కాచిగూడ/అంబర్‌పేట/ముషీరాబాద్: సామాజిక విప్లవపితామహుడు, ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పలుచోట్ల ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడు పూలే అని కొనియాడారు. అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పలువురు పూలమాలుల వేసి నివాళులు అర్పించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, దానం నాగేందర్, మాజీ ఎంపీ హనుమంతరావు, రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, మాజీ మంత్రి కృష్ణయాదవ్, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్‌రావు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ నేత చాయాదేవి, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులతో పాటు పలువురు మాజీ కార్పొరేటర్‌లు, వివిధ పార్టీల సీనియర్ నాయకులు జయంతి కార్యక్రమంలో పాల్గొని పూలేకు నివాళులు అర్పించారు. కాచిగూడ కార్పొరేటర్ కార్యాలయం, బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంతోపాటు వివిధ ప్రాంతాల్లో జయంతి వేడుకలు జరిగాయి. ఆయా కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, నంద గోపాల్, వేముల రామకృష్ణ, టి.రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు కట్టెల సుభాష్, బీజేపీ నేతలు, కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, సి.వినోద్ యాదవ్, కేశబోయిన శ్రీధర్, కాంగ్రెస్ నేతలు దిడ్డి రాంబాబు, రాజ్ కిరణ్ పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు గురువారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి.



నివాళులు అర్పిస్తున్న రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



పూలే జయంతి కార్యక్రమంలో నగేష్‌ముదిరాజ్‌ను సత్కరిస్తున్న దృశ్యం



జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వకూళాభరణం కృష్ణమోహన్



జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సీపీఐ నేతలు



అడిక్‌మెట్‌లోని పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న అరవింద్‌కుమార్‌యాదవ్